## మీ బ్యాంకు నోట్లను గౌరవించండి - ప్రజలకు ఆర్‌బిఐ విజ్ఞప్తి

బ్యాంకు నోట్లను దండలుగా కూర్చి ప్రార్థనాస్థలాలను, పందిళ్ళను అలంకరించడంగానీ, సామాజిక కార్యక్రమాలలో ప్రసిద్ధ వ్యక్తులపై వెదజల్లడంగానీ చేయరాదని భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది. ఆ విధమైన చర్యల వల్ల బ్యాంకు నోట్లు పాడైపోవడంతో పాటు వాటి జీవితకాలం తగ్గిపోతుంది. ప్రజలు బ్యాంకు నోట్లకు తగిన గౌరవాన్నివ్వాలని, అవి దేశపు సార్వభౌమాధికారానికి ప్రతీకలని తెలుపుతూ బ్యాంకు నోట్ల జీవితకాలం పెంచడానికై వాటిని ఏవిధంగానూ దురుపయోగ పరచరాదని తెలిపింది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు దేశవ్యాప్తంగా మంచి బ్యాంకు నోట్లను సరఫరా చేస్తోందనీ, తమ ప్రయత్నాలకు ప్రజలు తగువిధంగా చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేసింది.

**అజిత్ ప్రసాద్**
మేనేజర్

పత్రికా ప్రకటనః 2007-2008/1186